వార్త నిర్భయం లో రిపోర్టర్లు కావలెను
సమాజం పట్ల అవగాహన, ప్రజా సమస్యలను ఎత్తిచూపగలిగే చైతన్యం ఉన్నవారికి ఇదే ఆహ్వానం
తెలంగాణ& ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా పనిచేసేందుకు విలేకరులు కావలెను
సంచలనాల కథనాలతో సరికొత్త జర్నలిజం విలువలతో మీడియారంగంలో కొత్త శకం.. వార్తను వార్త లాగారాసే దమ్మున్న జర్నలిజంతో. చైర్మన్ .ఎడిటర్ కాడేపాగు అశోక్ నేతృత్వంలో
సంప్రదించవల్సిన పోన్ నెం: 9949490828

తెలుగు దినపత్రిక
వార్త నిర్భయం
సామాన్యుని చేతిలో సామాజిక అస్త్రం!
www.vaarhtanirbhayam.com
ఎడిటర్ కాడేపాగు అశోక్
ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ

తెలంగాణ - ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 01 సంచిక : 186 చీఫ్ ఎడిటర్: కాడేపాగు అశోక్ పేజీలు : 04, వెల రూ. 4రూ/ మంగళవారం- 02 - జున్ - 2026
Published From Kurnool : Circulated at `Kurnool Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram,

జమ్ముకశ్మీర్ లో తగ్గిన ఉగ్రవాదం!
మే నెలలో 'నో కిల్లింగ్స్

జమ్ముకశ్మీర్ లో 4,011 నుంచి 12కు పడిపోయిన వార్షిక మరణాలు- ఉగ్రవాదం తగ్గిందా?

ఢిల్లి : జమ్మూకశ్మీర్ లో మూడు దశాబ్దాల కంటే ముందు ప్రారంభమైన ఉగ్రవాదం నేటికీ రావణకాష్ఠంలా మండుతూనే ఉంది. భారత పౌరులు ఉగ్ర దాడులతో ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. కానీ నేడు ఆ పరిస్థితి క్రమంగా మారుతోంది. జమ్మూకశ్మీర్ లో ఉగ్రవాదం మొదలైనప్పటి నుంచి నేటి వరకు చూసుకుంటే, మొదటిసారిగా

పవన్ కల్యాణ్ సభకు అనుమతి నిరాకరణ...
తీవ్రంగా స్పందించిన జనసేన పార్టీ

- తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నాడు జనసేన సభకు అనుమతి నిరాకరణ
- పార్కింగ్ సమస్యను కూడా ఓ కారణంగా చూపి కార్యక్రమానికి బ్రేకులు
- ప్రభుత్వ నిర్ణయం అర్థరహితమంటూ జనసేన పార్టీ తీవ్ర ఆగ్రహం
- నిత్యం కార్యక్రమాలు జరిగే చోట తమకే ఎందుకు అడ్డంకులని ప్రశ్న
- కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే అనుమతి ఇవ్వలేదని పార్టీ ఆరోపణ

హైదరాబాద్: తెలంగాణలో పవన్ కల్యాణ్ తలపెట్టిన 'తెలంగాణ నవ నిర్మాణ సంకల్ప సభ'కు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి నిరాకరించడంపై జనసేన పార్టీ తీవ్రంగా స్పందించింది. ప్రభుత్వ చర్య పూర్తిగా అర్థరహితమని, రాజకీయ దురుద్దేశంతోనే తమ కార్యక్రమాన్ని అడ్డుకున్నారని పార్టీ వర్గాలు ఆరోపించాయి. వివరాల్లోకి వెళితే, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని, 'తెలంగాణ నవ నిర్మాణ సంకల్ప సభ - జనసేన సాధక్ సమ్మేళనం' పేరిట ఓ ఇండోర్ కార్యక్రమం నిర్వహించాలని

మిగతా..2లో

నీట్- యూజీ రీ ఎగ్జామ్ పై సుప్రీం కీలక ఉత్తర్వులు

- CBT విధానంలో నీట్ పరీక్ష నిర్వహించాలన్న పిటిషన్ ను తిరస్కరించిన సుప్రీం కోర్టు
- NTAపై జులైలో సుదీర్ఘ విచారణ జరుపుతామని వెల్లడి!

ఢిల్లి : 2026 నీట్- యూజీ పరీక్ష నిర్వహణ విషయంలో సుప్రీంకోర్టు సోమవారం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. జూన్ 21న జరగనున్న నీట్ పునఃపరీక్షను 'కంప్యూటర్ ఆధారిత పరీక్ష' (సీబీటీ) విధానంలో నిర్వహించాలని ఆర్ జేడీ ఎంపీ సుధాకర్‌సింగ్ దాఖలు చేసిన పిటిషన్ ను స్వీకరించడానికి నిరాకరించింది. ప్రస్తుతం ఉన్న పెన్ అండ్ పేపర్ విధానంలోనే నీట్ పునఃపరీక్ష నిర్వహించాలని జస్టిస్ పీఎస్ నరిసింహ, జస్టిస్ అరవింద్ కుమార్‌ల ధర్మాసనం ఉత్తర్వులు ఇచ్చింది.

మిగతా..2లో

తక్కువ నీటి పంటలపై ఫోకస్..వర్షాకాల సన్నద్ధతపై సీఎం రేవంత్ కీలక సమీక్ష!



- ఈ ఏడాది ఏర్పడబోయే 'ఎల్‌నినో' వాతావరణ పరిస్థితులు, తద్వారా పడే వర్షపాత
- రూ. 1,000 కోట్లను తక్షణమే వినియోగించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.
- ఎక్కడా కరెంట్ వైర్లు తెగిపడకుండా విద్యుత్ శాఖ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు.

హైదరాబాద్: తెలంగాణలో రాబోయే వర్షాకాల సన్నద్ధత, వ్యవసాయ ప్రణాళికలపై

అన్నదాతకు అండగా ప్రభుత్వం..
చివరి గింజ వరకూ కొంటాం

- దేశవ్యాప్తంగా వరి ధాన్యం సాగులో తెలంగాణ రాష్ట్రం సరికొత్త రికార్డు సృష్టించి, ప్రథమ స్థానంలో నిలిచిందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు.
- రాష్ట్రవ్యాప్తంగా రికార్డు స్థాయిలో 8,575 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు.
- రైతులకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా..
- రైతులకు ఆర్థిక ఇబ్బందులు లేకుండా, కేవలం 48 గంటల్లోనే వారి బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు.

సూర్యాపేట, జూన్ 01: వరి ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ ప్రథమ స్థానంలో ఉందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లాలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను, ధాన్యం కొనుగోళ్ల ప్రగతిని వివరించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా.. రాష్ట్రవ్యాప్తంగా రికార్డు స్థాయిలో 8,575 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. వీటి ద్వారా ఇప్పటివరకు సుమారు 64 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని విజయవంతంగా సేకరించామని మంత్రి తెలిపారు. ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యాన్ని సైతం రైతులు నష్టపోకూడదనే ఉద్దేశంతో, ప్రభుత్వం మద్దతు ధరకే కొనుగోలు చేసిందని ఆయన స్పష్టం చేశారు. చివరి గింజ వరకూ కొనుగోలు చేస్తామని ఆయన భరోసా ఇచ్చారు. యాసంగిలో మొత్తం

మిగతా..2లో

కొత్త నాయకత్వం కోసం కాంగ్రెస్ 'టాలెంట్ హంట్'..
యువతకు మహేష్ కుమార్ గౌడ్ పిలుపు!

- సమర్థులైన, చదువుకున్న యువతను ఆకర్షించేందుకు కాంగ్రెస్ కొత్త కార్యక్రమం
- రాజకీయ నేపథ్యం లేని యువతకు సువర్ణావకాశమన్న మహేశ్ గౌడ్
- టాలెంట్ ఉన్న వారిని ఎంపిక చేస్తామన్న పీసీసీ చీఫ్

హైదరాబాద్: రాజకీయాల్లోకి సమర్థులైన, చదువుకున్న యువతను ఆకర్షించేందుకు తెలంగాణ కాంగ్రెస్ ఒక సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సోమవారం గాంధీ భవన్‌లో పార్టీ తరఫున వినూత్నమైన 'టాలెంట్ హంట్' ప్రోగ్రామ్‌ను అధికారికంగా ప్రకటించారు.

వైఎస్సార్ విగ్రహాన్ని ధ్వంసం చేసింది వైసీపీ కార్యకర్తే: బీసీ జనార్దన్ రెడ్డి

- స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో వైసీపీ దుష్ట రాజకీయాలకు పాల్పడుతోందన్న జనార్దన్ రెడ్డి
- కూటమి కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని పిలుపు
- వైసీపీ నేతలకు కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు లేదని వ్యాఖ్య

అమరావతి : రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని వైసీపీ దుష్ట రాజకీయాలకు పాల్పడుతోందని ఆంధ్రప్రదేశ్ రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆరోపించారు. రాష్ట్రంలో అలజడులు సృష్టించి, శాంతిభద్రతలకు భంగం కలిగించేందుకు ఆ పార్టీ నేతలు కుట్రలు పన్నుతున్నారని, కూటమి కార్యకర్తలు వైసీపీ ఉచ్చులో పడకుండా అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. సోమవారం ఉమ్మడి కర్నూలు జిల్లా ముదిగేడులో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.

మిగతా..2లో

హైదరాబాద్ సభపై పవన్ కల్యాణ్‌కు పొన్నం ప్రభాకర్ అల్టిమేటం..
క్షమాపణ చెప్పాకే అడుగుపెట్టాలని డిమాండ్!

- హైదరాబాద్‌లో జనసేన 'నవనిర్మాణ సభ'
- తెలంగాణ ఏర్పాటును పవన్ తీవ్రంగా వ్యతిరేకించారన్న పొన్నం
- హైదరాబాద్‌లోనే పవన్ ఎందుకు సభ పెడుతున్నారని ప్రశ్న

హైదరాబాద్ : హైదరాబాద్‌లో జనసేన అధినేత, ఏపీ పవన్ కల్యాణ్ నిర్వహించ తలపెట్టిన 'నవనిర్మాణ సభ'పై తెలంగాణ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లోని తన క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన ఆయన.. పవన్ కల్యాణ్ తెలంగాణ ప్రజలకు బహిరంగ క్షమాపణ

మిగతా..2లో

మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఫడ్నవీస్‌తో
ఏపీ మంత్రి నారా లోకేష్ భేటీ

- ముంబైలో మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్‌తో నారా లోకేష్ భేటీ
- ఏపీలో పెట్టుబడులు, పారిశ్రామిక అభివృద్ధిపై చర్చలు
- ఎయిర్‌ట్రంక్ సీఈఓతో సమావేశమై వైజాగ్‌కు ఆహ్వానం
- విశాఖలో డేటా సెంటర్ ఏర్పాటుకు సానుకూలంగా స్పందించిన ఎయిర్‌ట్రంక్
- ఏపీకి ఐటీ పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా పర్యటన

దుర్మార్గాలపై యుద్ధం చేస్తూనే అభివృద్ధి,
సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నాం

- ఐదేళ్లలో వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఒక్క టీచర్ పోస్టు ఇవ్వలేదని, కూటమి ప్రభుత్వం డీఎస్సీ నిర్వహించి పోస్టులు భర్తీచేస్తే ఓర్వలేకపోయిందన్న సీఎం
- ఆ పార్టీ నేతలు అసత్య ప్రచారాలే పనిగా పెట్టుకున్నారని మండిపాటు

అమరావతి : 'గతంలో ఒక నెల పింఛను తీసుకోకపోతే వెంటనే రద్దు చేసేవారు. కూటమి ప్రభుత్వం వచ్చాక మూడు నెలల వరకు ఇస్తున్నాం' అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఒక్కో కుటుంబానికి దాదాపు 3, 4 సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం చామవరంలో నిర్వహించిన 'పేదల సేవ' కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. మహిళలకు 33% సీట్లు, ఉచితంగా 3 సిలిండర్లు: ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ అసెంబ్లీలో మహిళలకు 33 శాతం సీట్లు కేటాయించి రాజకీయంగా ఎదిగేలా చేసేలా కృషి చేస్తున్నామన్నారు. రాష్ట్ర రైతుల ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతి చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.

మిగతా..2లో

గ్రామాల్లో వనరులు వాడుకుంటూ
పన్నులు కట్టకపోవడమేంటి?

- పరిశ్రమలు పన్ను చెల్లించకపోవడంపై పవన్ ఆగ్రహం
- పంచాయతీ పన్నులు వసూలైతే రూ.5,400 కోట్లకుపైగా వస్తాయని వెల్లడి
- రాజకీయ ఒత్తిళ్లున్నా పన్నుల విషయంలో ముందుకెళ్లాలని అధికారులకు ఆదేశం

అమరావతి: పంచాయతీరాజ్ శాఖ అధికారులతో ఉపముఖ్యమంత్రి

మిగతా..2లో

మొదటి పేజి తరువాయి

వైఎస్సార్ విగ్రహాన్ని ధ్వంసం చేసింది
వైసీపీ కార్యకర్తే: బీసీ జనార్ధన్ రెడ్డి

ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నంద్యాలలో వైఎస్సార్ విగ్రహంపై దాడి చేసింది వైసీపీ కార్యకర్త జంబులయ్యేనని మంత్రి స్పష్టం చేశారు. తాము వైసీపీ మద్దతుదారులమంటూ అతని భార్య వీడియో విడుదల చేసిందని, స్థానిక వైసీపీ కార్పొరేటర్ శేషయ్యే తమకు ఉద్యోగం ఇప్పించారని ఆమె స్వయంగా అంగీకరించిందని తెలిపారు. వాస్తవాలు ఇలా ఉంటే, ఈ కుట్రలో తెలుగుదేశం పార్టీని ఇరికించేందుకు వైసీపీ ప్రయత్నించిందని ఆయన మండిపడ్డారు. 1995లో చంద్రబాబు సీఎం అయినప్పటి నుంచే ఫ్యాక్షనిజంపై ఉక్కుపాదం మోపారని ఆయన గుర్తుచేశారు. గత ఎన్నికల్లో 151 సీట్ల నుంచి కేవలం 11 సీట్లకు పడిపోయిన ఆ గొడ్డలి పార్టీ నాయకులకు తమ ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత లేదని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఎండగట్టారు.

పవన్ కల్యాణ్ సభకు అనుమతి నిరాకరణ...
తీవ్రంగా స్పందించిన జనసేన పార్టీ

జనసేన పార్టీ నిర్ణయించింది. సుమారు 2000 మంది పార్టీ క్రియాశీలక కార్యకర్తలతో గచ్చిబౌలిలోని సంధ్య కన్వెన్షన్ హాల్‌లో ఈ సమావేశం తలపెట్టారు. రాష్ట్ర అభివృద్ధిలో జనసేన పాత్ర, భవిష్యత్ కార్యాచరణ, పార్టీ బలోపేతం వంటి అంశాలపై శ్రేణులకు దిశానిర్దేశం చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. అయితే, పార్కింగ్ సమస్యను కారణంగా చూపుతూ ప్రభుత్వం ఈ సభకు అనుమతి నిరాకరించింది. ఈ నిర్ణయాన్ని జనసేన తీవ్రంగా తప్పుబట్టింది. నిత్యం ఎన్నో సాంస్కృతిక, రాజకీయ, కార్పొరేట్ సమావేశాలు జరిగే సంధ్య కన్వెన్షన్‌లో, కేవలం తమ కార్యక్రమానికే పార్కింగ్ సమస్యను కారణంగా చూపడం సహేతుకం కాదని పార్టీ నేతలు ప్రశ్నిస్తున్నారు. ఇటీవల ప్రొఫెసర్ నాగేశ్వర్ వ్యాఖ్యల వివాదం ముగిసిపోయిన అధ్యాయమని, ఆయనే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకున్నారని జనసేన గుర్తుచేసింది. ఈ అంశంపై ఏపీ ప్రభుత్వం నుంచి ఎలాంటి చర్యలు ఉండబోవని స్వయంగా పవన్ కల్యాణ్ స్పష్టం చేశారని వెల్లడించింది. అయినప్పటికీ, ఆ వ్యవహారాన్ని సాకుగా చూపి సభను అడ్డుకోవడం సరికాదని పార్టీ వర్గాలు అభిప్రాయపడ్డాయి.

అన్నదాతకు అండగా ప్రభుత్వం..
చివరి గింజ వరకూ కొంటాం

భారతదేశం నుంచి కేంద్రానికి అందిన ధాన్యంలో 63 శాతం వాటా ఒక్క తెలంగాణ రాష్ట్రం నుంచే వెళ్లడం మన రైతుల కష్టానికి, ప్రభుత్వ సహకారానికి నిదర్శనమని మంత్రి ఉత్తమ్ కొనియాడారు. అలాగే, గతంలో ఎన్నడూ లేని విధంగా ధాన్యం అమ్మిన రైతులకు ఆర్థిక ఇబ్బందులు లేకుండా, కేవలం 48 గంటల్లోనే వారి బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేసి, రాబోయే జూన్ 4వ తేదీ లోపు కొనుగోళ్లన్నింటినీ పూర్తిగా ముగించాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

కొత్త నాయకత్వం కోసం కాంగ్రెస్ 'టాలెంట్ హంట్'..
యువతకు మహేష్ కుమార్ గౌడ్ పిలుపు!

ప్రజా జీవితంలోకి రావాలనుకునే ప్రతిభావంతులైన యువతీ యువకులకు కాంగ్రెస్ పార్టీ ఒక సువర్ణావకాశాన్ని కల్పిస్తోందని, దేశ నిర్మాణంలో యువత ప్రధాన పాత్ర పోషించాలనే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆలోచనల నుంచే ఈ కార్యక్రమం రూపుదిద్దుకుందని ఆయన ఈ సందర్భంగా వివరించారు. ఇది సాధారణ పార్టీ చేరికల లాంటి కార్యక్రమం కాదని, సమాజానికి సేవ చేయాలనే తపన ఉన్న ప్రతి ఒక్కరినీ వారి రాజకీయ నేపథ్యంతో సంబంధం లేకుండా ఆహ్వానిస్తున్నామని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. ఈ టాలెంట్ హంట్ ద్వారా పార్టీ అధికారిక ప్రతినిధులను పూర్తిగా పారదర్శకమైన పద్ధతిలో ఎంపిక చేయనున్నారు. జాతీయ, రాష్ట్ర రాజకీయ వ్యవహారాలపై బలమైన అవగాహన ఉండటం, లౌకికవాదం పట్ల పూర్తి నిబద్ధత కలిగి ఉండటం, సామాజిక సేవపై నిజమైన ఆసక్తితో పాటు ప్రజలతో సమర్థవంతంగా మాట్లాడగలిగే నైపుణ్యం ఉన్నవారిని ఈ ప్రక్రియ ద్వారా ఎంపిక చేస్తారు. సాంప్రదాయ రాజకీయ సంబంధాలు లేకపోయినా కేవలం ప్రతిభ, స్పష్టమైన విజన్, సేవా దృక్పథం ఉన్న మంచి వ్యక్తుల కోసం కాంగ్రెస్ పార్టీ ఈ వేదికను అందిస్తోందని టీపీసీసీ చీఫ్ స్పష్టం చేశారు. వారసత్వ రాజకీయాలకు భిన్నంగా, క్షేత్రస్థాయి నుంచి సరికొత్త రక్తాన్ని పార్టీలోకి ఆహ్వానించడానికి కాంగ్రెస్ వేసిన ఈ అడుగు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆశావహ యువతలో తీవ్ర ఆసక్తిని రేకెత్తిస్తోంది

తక్కువ నీటి పంటలపై ఫోకస్..వర్షాకాల
సన్నద్ధతపై సీఎం రేవంత్ కీలక సమీక్ష!

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ ఏడాది ఏర్పడబోయే 'ఎల్‌నినో' వాతావరణ పరిస్థితులు, తద్వారా పడే వర్షపాత ప్రభావంపై క్షేత్రస్థాయిలో రైతులకు ముందస్తుగా పూర్తి అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. వాతావరణ మార్పులకు అనుగుణంగా రైతులు నష్టపోకుండా ఉండేందుకు, ఎక్కువ నీరు అవసరం లేని.. ప్రత్యామ్నాయ, తక్కువ నీటి వినియోగంతో పండే పంటలను సాగు చేసేలా వారిని ప్రోత్సహించాలని వ్యవసాయ శాఖకు సూచించారు. ఈ సమీక్షలో భాగంగా వర్షాకాలంలో తలెత్తే అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రాష్ట్రంలోని వివిధ నీటిపారుదల ప్రాజెక్టులు, చెరువుల తక్షణ మరమ్మతు పనుల కోసం విపత్తు నిర్వహణ శాఖ నిధుల నుంచి రూ. 1,000 కోట్లను తక్షణమే వినియోగించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. దీనితో పాటు, గతంలో కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు, కూలిపోయిన వంతెనల (బ్రిడ్జిల) పునర్నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని, ఇందుకోసం అవసరమైన నిధులను వెంటనే విడుదల చేయాలని ఆర్థిక, రోడ్లు భవనాల శాఖలను ఆదేశించారు. వర్షాకాలం ప్రారంభమయ్యే లోపే గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మురుగునీటి కాల్వల పూడికతీత పనులు పూర్తి చేయాలని, ఎక్కడా కరెంట్ వైర్లు తెగిపడకుండా విద్యుత్ శాఖ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు.

జమ్ముకశ్మీర్ లో తగ్గిన ఉగ్రవాదం!- మే నెలలో 'నో కిల్లింగ్స్ '

ఈ మే నెలలో ఉగ్రవాద సంబంధిత మరణాలు లేకుండా ప్రశాంతంగా ముగిసింది. అధికారిక గణాంకాల ప్రకారం, 2026 మొదటి 5 నెలల్లో కేవలం 12 ఉగ్రవాద సంబంధిత మరణాలు మాత్రమే నమోదు అయ్యాయి. ఈ మృతుల్లో 9 మంది ఉగ్రవాదులు కాగా, మన భద్రతా దళ సిబ్బందికి చెందిన ఒకరు, గుర్తింపు వివాదం ఉన్న ఒక స్థానికుడు, గుర్తు తెలియని వ్యక్తి ఉన్నారు. కాగా ఈ ఏడాది ఇప్పటి వరకు ఉగ్రదాడుల్లో సాధారణ పౌరులు ఎవరూ మరణించలేదు. జమ్మూకశ్మీర్ పోలీస్ డేటా ప్రకారం, 2000 మే నెలలో అక్కడ 288 ఉగ్రవాద సంబంధిత మరణాలు నమోదు అయ్యాయి. 2001 మే నాటికి ఈ సంఖ్య 300కు చేరింది. వాస్తవానికి ఆ సమయంలో కశ్మీర్ లోయ అంతటా, జమ్మూలోని కొన్ని ప్రాంతాల్లో ఉగ్రవాదులు, పౌరులు, భద్రతా సిబ్బంది పెద్ద సంఖ్యలో మరణించారు. దాదాపు ప్రతిరోజూ అక్కడ ఈ ఉగ్రవాద సంబంధిత మరణాలు సంభవించాయి. అయితే కాలక్రమేణా అక్కడ ఉగ్ర హింస క్రమంగా తగ్గుతూ వస్తున్నప్పటికీ, మే నెల మాత్రం అత్యంత హింసాత్మక మాసంగా ఉందని గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.

దేశంలో జల వనరుల నిర్వహణ కోసం- ఇస్రోతో కేంద్రం అగ్రిమెంట్

దేశంలో కొత్త జల పరిశోధన కార్యక్రమాలకు నాంది- భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రోతో ఒప్పందం కుదుర్చుకున్న కేంద్ర జలశక్తి శాఖ- అగ్రిమెంట్‌పై సంతకాలు చేసిన ఇరువర్గాలు

ఢిల్లీ : భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రోతో కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ కీలక ఒప్పందం కుదుర్చుకుంది. దేశంలో నీటి వనరుల నిర్వహణ కోసం శాటిలైట్ టెక్నాలజీ, అంతరిక్ష ఆధారిత అనువర్తనాల వినియోగాన్ని బలోపేతం చేసేందుకు ఈ అగ్రిమెంట్ చేసుకుంది. దిల్లీలోని డాక్టర్ అంబేద్కర్ అంతర్జాతీయ కేంద్రంలో జలశక్తి మంత్రిత్వ శాఖ నిర్వహించిన జల రంగంలో పరిశోధన, అభివృద్ధిపై జాతీయ వర్క్‌షాప్ సందర్భంగా ఈ అవగాహన ఒప్పందంపై సోమవారం సంతకాలు జరిగాయి. ఈ అవగాహన ఒప్పందం ప్రకారం జలాశయాల పర్యవేక్షణ, నీటి విస్తరణ అంచనా, నదీ ప్రవాహ విశ్లేషణ, ఉపగ్రహ ఆధారిత నీటి నాణ్యత అంచనాతో సహా 24 కీలక పరిశోధనా రంగాలలో కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ, ఇస్రో సంయుక్తంగా పనిచేస్తాయి.

వికసిత్ భారత్ సాధించడానికి నీటి భద్రత చాలా కీలకం : సీఆర్ పాటిల్

డాక్టర్ అంబేడ్కర్ అంతర్జాతీయ కేంద్రంలో జరిగిన వర్క్‌షాప్‌లో కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ పాల్గొన్నారు. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించడానికి నీటి భద్రత చాలా కీలకమని అభిప్రాయపడ్డారు. నీటికి సంబంధించిన సవాళ్లను సాంకేతికత, ఆవిష్కరణలు, సంప్రదాయ జ్ఞానం, ప్రజా భాగస్వామ్యం ద్వారా పరిష్కరించుకోవాలని అన్నారు. గత దశాబ్దంలో కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ అనేక పరిశోధనా అధ్యయనాలకు మద్దతు ఇచ్చిందని గుర్తు చేసుకున్నారు. ఇందులో 113 ప్రత్యక్ష ప్రాయోజిత ప్రాజెక్టులు కూడా ఉన్నాయని వెల్లడించారు. ఇవి జల రంగంలో ఆచరణాత్మక పరిష్కారాలను అభివృద్ధి చేయడంలో సహాయపడ్డాయని తెలిపారు.

పలు కార్యక్రమాలు ప్రారంభం

ఈ వర్క్‌షాప్‌లో జల్ సంచయ్ జన భాగీదారీ (జీజీడీ) ప్రచార కార్యక్రమం మూడో దశను సీఆర్ పాటిల్ ప్రారంభించారు. 2026 జూన్-2027 మే మధ్య రెండు కోట్ల నీటి సంరక్షణ నిర్మాణాలను సృష్టించాలనే లక్ష్యాన్ని ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. గత దశలో 1.5 కోట్ల నిర్మాణాలను చేపట్టినట్లు తెలిపారు. జల్ శక్తి మంత్రిత్వ శాఖ, అనుసంధాన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ సంయుక్త చొరవతో మిషన్ ఫర్ అడ్వాన్స్‌మెంట్ ఇన్ హై ఇంపాక్ట్ ఏరియాస్ వాటర్ ప్రోగ్రామ్‌ను కూడా సీఆర్ పాటిల్ ప్రారంభించారు. అలాగే భారత్ వాటర్ ఇన్నోవేషన్ నెట్‌వర్క్ వేదిక కింద స్టార్టప్‌లు, ఎంఎస్ఎంఈలు

దుర్మార్గాలపై యుద్ధం చేస్తూనే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నాం

మొదటి పేజి తరువాయి

గ్యాస్ ధరలు పెరిగినా మహిళలకు ఉచితంగా 3 సిలిండర్లు ఇస్తున్నామని సీఎం అన్నారు. నేరుగా పేదవాడి ఇంటికి వచ్చి పింఛను ఇవ్వడం సంతోషంగా ఉందని తెలిపారు. కేవలం ఈరోజు బాగుంటే చాలదు, భవిష్యత్ కూడా బాగుండేలా ప్రణాళికలు వేస్తున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు, విశాఖలో గూగుల్ : రాష్ట్రానికి రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చామని చంద్రబాబు పేర్కొన్నారు. పరిశ్రమలు వస్తే మన వాళ్లు వలస వెళ్లాల్సిన అవసరం ఉండదని. విశాఖలో గూగుల్ సంస్థ రూ.15 లక్షల కోట్ల పెట్టుబడులు పెడుతోందన్నారు. రాష్ట్ర యువత నైపుణ్యాలు పెంచుకొని ఉద్యోగాలు అందుకోవాలని సూచించారు. రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా మార్చే బాధ్యత మాదని ఆయన భరోసా ఇచ్చారు. గతేడాది యోగాంధ్రను విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. ఈసారి అమరావతి కేంద్రంగా యోగా కార్యక్రమాలు చేపడతామని, రోజుకు అరగంట వ్యాయామం చేస్తే అనారోగ్యాలు దరిచేరవన్నారు. అందరి జీవన ప్రమాణాలు పెరగాలన్నదే మా కల అని సీఎం వివరించారు. 'పింఛన్లు ఇంటింటికే వచ్చి అందిస్తున్నాం.

కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పని లేదు. ఏ సమస్యకైనా ఆన్‌లైన్‌లోనే పరిష్కారం చూపుతున్నాం. పీ4 కార్యక్రమం కింద పేదలను ఆదుకుంటున్నాం. రాష్ట్రాభివృద్ధి కోసం పవన్‌కల్యాణ్, నేను కలిసి పని చేస్తున్నాం. డీఎస్సీ నిర్వహించి పోస్టులు భర్తీ చేస్తే వైఎస్సార్సీపీ ఓర్వలేకపోతోంది. రాష్ట్రాభివృద్ధి చూసి ఆ పార్టీకి ఫ్రస్ట్రేషన్ పెరిగిపోతోంది. మత విద్వేషాలు సృష్టించేందుకు కుట్ర పన్నుతోంది. వైకాపా అసత్య ప్రచారాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి'. -చంద్రబాబు, ముఖ్యమంత్రి రాజకీయాల్లో విలువలు చాలా ముఖ్యం: తిరుమల వెంకటేశ్వరస్వామి జోలికొస్తే ఆయనే చూసుకుంటారని, హిందూ దేవాలయాలపై దాడులు చేయడం మంచి పని కాదు సీఎం హెచ్చరించారు. ఆలయాలను అపవిత్రం చేయాలని చూస్తే కఠినంగా శిక్షిస్తామన్నారు. నంద్యాలలో వైఎస్ విగ్రహంపై దాడి చేసి మాపై నెట్టాలని చూశారని మండిపడ్డారు. ఆరా తీస్తే వైఎస్సార్సీపీ వాళ్లే చేసినట్లు రుజువైందన్నారు. విగ్రహం ధ్వంసం చేశారని అబద్ధాలు చెప్పి సానుభూతి కోసం ప్రయత్నించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దుర్మార్గాలపై యుద్ధం చేస్తూనే సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని చంద్రబాబు పేర్కొన్నారు. దళితుణ్ని చంపి డోర్ డెలివరీ చేసిన వ్యక్తిని ఊరేగిస్తారా? అని సీఎం సూటిగా ప్రశ్నించారు. సీబీఎన్ పాలనలో అరాచక శక్తులకు చోటు లేదని స్పష్టం చేశారు. రాజకీయాల్లో విలువలు చాలా ముఖ్యమని సీఎం హితవు పలికారు. అన్ని ప్రాంతాల అభివృద్ధే మా ధ్యేయమని 2027 పుష్కరాల కంటే ముందే పోలవరం పూర్తిచేసి జాతికి అంకితం చేస్తామన్నారు. కొత్తపల్లి మండలంలో ఫిషింగ్ హార్బర్ తీసుకొస్తామని సీఎం హామీ ఇచ్చారు. సీఎం సెల్ఫీ: కార్యక్రమం ముగిసిన తర్వాత ముఖ్యమంత్రి వేదిక దిగి వెళ్తూ అక్కడే ఉన్న దివ్యాగుడ్ని పలకరించారు. అతనితో మాట్లాడి, సెల్ఫీ దిగారు.

మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఫడ్నవీస్‌తో ఏపీ మంత్రి నారా లోకేష్ భేటీ

మొదటి పేజి తరువాయి

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ముంబైలో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన సోమవారం మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌తో సమావేశమయ్యారు. ముంబైలోని వర్షా బంగ్లాలో ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌తో లోకేష్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఫడ్నవీస్ ఆయనకు సాదరంగా స్వాగతం పలికారు. లోకేష్ ఆయనకు తిరుమల శ్రీవారి ప్రతిమ, మంగళగిరి శాలువా బహూకరించగా, ఫడ్నవీస్ గణేశుడి విగ్రహాన్ని అందజేశారు. ఇరు రాష్ట్రాల మధ్య ద్వైపాక్షిక అంశాలు, ఏపీలో పెట్టుబడులు, వ్యాపార అనుకూల విధానాలు, విద్యా సంస్కరణలపై వారు చర్చించుకున్నారు. లోకేష్ తన ముంబై పర్యటనలో, ఎయిర్‌ట్రంక్ సీఈఓ రాబిన్ ఖుదాతో లోకేష్ సమావేశమై విశాఖపట్నం ప్రాధాన్యతను వివరించారు. వైజాగ్‌ను ఐటీ, ఏఐ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని, ఇప్పటికే గూగుల్, రిలయన్స్ వంటి సంస్థలు ఏఐ డేటా సెంటర్లను ఏర్పాటు చేస్తున్నాయని తెలిపారు. విశాఖలో కొత్త క్యాంపస్‌ను ఏర్పాటు చేయాలని ఎయిర్‌ట్రంక్‌ను లోకేష్ ప్రత్యేకంగా కోరారు. లోకేష్ ప్రజెంటేషన్, ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలపై ఎయిర్‌ట్రంక్ సీఈఓ సానుకూలంగా స్పందించారు. విశాఖలో డేటా సెంటర్ ఏర్పాటు అవకాశాలను తీవ్రంగా పరిశీలిస్తామని ఆయన హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏపీ ఐటీ రంగంలోకి పెట్టుబడులను తీసుకురావడమే లక్ష్యంగా లోకేష్ ఈ పర్యటనలు చేపడుతున్నారు.

హైదరాబాద్ సభపై పవన్ కల్యాణ్‌కు పొన్నం ప్రభాకర్ అల్టిమేటం.. క్షమాపణ చెప్పాకే అడుగుపెట్టాలని డిమాండ్!

మొదటి పేజి తరువాయి

చెప్పిన తర్వాతే ఇక్కడ సభ పెట్టుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటును గతంలో పవన్ కల్యాణ్ తీవ్రంగా వ్యతిరేకించారని మంత్రి పొన్నం గుర్తుచేశారు. రాష్ట్రం ఏర్పడినప్పుడు తాను 11 రోజుల పాటు అన్నం ముట్టలేదని పవన్ చెప్పిన విషయాలను ప్రస్తావిస్తూ... అసలు ఏ నైతిక హక్కుతో ఆయన హైదరాబాద్‌లో ఇంత పెద్ద బహిరంగ సభను నిర్వహిస్తున్నారని ప్రశ్నించారు. "తెలంగాణ దృష్టి పడితే కోనసీమలో కొబ్బరి చెట్లు ఎండిపోతాయి" అంటూ గతంలో పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలు తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని, భావాలను తీవ్రంగా గాయపరిచాయని పొన్నం మండిపడ్డారు. ఈ వ్యాఖ్యలపై పవన్ సమాధానం చెప్పి తీరాలన్నారు. తెలంగాణలో రాజకీయ ప్రయోజనాల కోసం, ఇక్కడి ప్రజల మధ్య విభేదాలు సృష్టించి ద్వేషాన్ని నింపేందుకు

పవన్ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. దీని వెనుక బీజేపీతో పవన్‌కు ఉన్న 'తెరవెనుక ఒప్పందం' స్పష్టంగా కనిపిస్తోందని విమర్శించారు. ఈ సభ నిజంగా అభివృద్ధి కోసమే అయితే గుజరాత్, ఉత్తరప్రదేశ్, తమిళనాడు లేదా కేరళలో పెట్టుకోవచ్చు కదా... కేవలం హైదరాబాద్‌లోనే ఎందుకు పెడుతున్నారని మంత్రి ప్రశ్నించారు. ఏపీ ప్రజలు పవన్‌కు బాధ్యతాయుతమైన పదవి ఇచ్చారని, తెలంగాణ రాజకీయాల్లో జోక్యం చేసుకోకుండా... వైజాగ్ స్టీల్ ప్లాంట్ వంటి ఆంధ్రప్రదేశ్ సమస్యలపై దృష్టి పెడితే మంచిదని హితవు పలికారు. పవన్ గనుక క్షమాపణ చెప్పకపోతే తెలంగాణ ప్రజలు ఈ సభను తీవ్రంగా వ్యతిరేకిస్తారని హెచ్చరించారు.

గ్రామాల్లో వనరులు వాడుకుంటూ పన్నులు కట్టకపోవడమేంటి?

మొదటి పేజి తరువాయి

పవన్‌కల్యాణ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామ పంచాయతీల పన్నుల వసూళ్లపై అధికారులతో సమీక్షించారు. పరిశ్రమలు, ప్రైవేట్ విద్యాసంస్థల నుంచి పన్ను వసూళ్లు ఎందుకు సరిగా ఉండటం లేదని అధికారులను అడిగారు. రాజధాని నుంచి ఉన్నతాధికారులతో కలిసి పవన్ నిర్వహించిన సమీక్షలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల అధికారులు ఆన్‌లైన్‌లో పాల్గొన్నారు. తమ ప్రాంతాల్లో పన్ను వసూళ్ల వివరాలను పంచుకున్నారు. పన్ను చెల్లించకపోవడంపై పవన్ ఆగ్రహం: పరిశ్రమలు పంచాయతీలకు పన్ను చెల్లించకపోవడంపై పవన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. లాభాలు సంపాదించే పరిశ్రమలు పన్నులు చెల్లించకపోతే ఎలాగని అధికారులను ప్రశ్నించారు. గ్రామాల్లో వనరులు వాడుకుంటూ పన్నులు కట్టకపోవడమేంటని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఆంధ్రా పేపర్ మిల్స్ రూ.19 కోట్లు బకాయిలు పెట్టిందని గుర్తు చేశారు. విద్యాసంస్థలపై కూడా భారీగా పన్ను బకాయిలున్నాయన్నారు. రాష్ట్రంలో పంచాయతీ పన్నులు వసూలైతే రూ.5,400 కోట్లకుపైగా వస్తాయన్నారు. అధికారులకు దిశానిర్దేశం: పన్నులు చెల్లించని కారణంగా ఫిల్టర్ బెడ్ల మరమ్మతులకు కూడా ఇబ్బందులు తలెత్తాయన్నారు. పేదలు, కులవృత్తులవారు, చిరుద్యోగులు కూడా పన్నులు చెల్లిస్తున్నారన్నారు. పరిశ్రమలు, విద్యాసంస్థలు పన్నులు కట్టని విషయం ప్రజలకు తెలియదన్నారు. రాజకీయ ఒత్తిళ్లు ఉన్నా పన్నుల విషయంలో ముందుకెళ్లాలని అధికారులకు పవన్ ఆదేశాలు జారీ చేశారు. దీనిపై సీఎంతో పాటు మంత్రివర్గంతోనూ మాట్లాడతానని పవన్ అధికారులతో చెప్పారు. పల్స్ సర్వే తరహాలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పన్నుల వసూళ్ల కార్యాచరణ చేపట్టాలని అధికార యంత్రాంగానికి ఈ సందర్భంగా పవన్ దిశానిర్దేశం చేశారు. ఏపీలో పంచాయతీల్లో పన్నులు సక్రమంగా వసూలైతే గ్రామాల్లో రోడ్లు, తాగునీరు, చెత్త వంటి సమస్యలేవీ ఉండవని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. పన్నులు చెల్లించకుండా మొండి బకాయిలు పెట్టిన పరిశ్రమలు, విద్యాసంస్థల పంచాయతీ అధికారులు టెలికాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. "కొన్నిచోట్ల పరిశ్రమల యజమానుల నుంచి రాజకీయ ఒత్తిళ్లు వస్తున్నట్లు నా దృష్టికి వచ్చింది. పంచాయతీలకు వివిధ రకాల పన్నుల ద్వారా రూ. 5,400 కోట్లు వచ్చే అవకాశముంది. సరిగ్గా వసూలు చేస్తే ఎక్కడా ఎలాంటి సమస్యలుండవు. ఇందులో ప్రధానంగా పేదవర్గాల వారు, వివిధ రకాల కులవృత్తులు చేసుకునేవారు, చిరుద్యోగులు కూడా ప్రభుత్వానికి పన్నులు చెల్లిస్తున్నప్పుడు కోట్ల రూపాయలు ఆదాయం వచ్చే పరిశ్రమలు, విద్యాసంస్థలు ఎందుకు చెల్లించడం లేదు. లాభాలు వచ్చే సంస్థలు పన్నులు చెల్లించకపోతే అధికారులెందుకు చర్యలు తీసుకోవటం లేదు. రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గొద్దు, అవసరమైతే దీనిపై సీఎం చంద్రబాబుతో పాటు మంత్రివర్గంతో మాట్లాడతాను. పన్ను వసూళ్లపై ఫైల్స్ సర్వే మాదిరిగా మూడు రోజులు వరుసగా డ్రైవ్ చేయాలి.

నీట్- యూజీ రీ ఎగ్జామ్ పై సుప్రీం కీలక ఉత్తర్వులు

మొదటి పేజి తరువాయి

అకస్మాత్తుగా పరీక్షా విధానాన్ని మార్చడం ఆచరణాత్మకంగా కష్టమని ధర్మాసనం అభిప్రాయపడింది. సమయాభావం, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్ టీఏ)పై ఉన్న ఒత్తిడిని పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపింది. తర్వాత ఎంపీ సుధాకర్ సింగ్ సహా, ఇతరులు దాఖలు చేసిన పలు పిటిషన్లపై విచారణను సుప్రీంకోర్టు జూలై 27కు వాయిదా వేసింది.

జూన్ 21న రీటెస్ట్

మెడికల్ కోర్సుల్లో ప్రవేశాల కోసం మే 3న నీట్ -యూజీ పరీక్ష నిర్వహించారు. అయితే ఆ తర్వాత ఆ పేపర్ లీక్ అయినట్లు ఆరోపణలు వచ్చాయి. దీనితో మే 12న ఎన్ టీఏ నీట్ పరీక్షను రద్దు చేసింది. విద్యార్థులు, ప్రతిపక్షాల ఒత్తిడితో కేంద్ర ప్రభుత్వం ఈ పేపర్ లీక్ కేసును సీబీఐకు అప్పగించింది. ప్రస్తుతం ఈ వ్యవహారంపై సీబీఐ దర్యాప్తు కొనసాగుతోంది. మరోవైపు విద్యార్థుల భవిష్యత్ ను దృష్టిలో ఉంచుకొని ఈ పరీక్షను తిరిగి (రీటెస్ట్) జూన్ 21న నిర్వహించేందుకు ఎన్ టీఏ సిద్ధమైంది. ఈ నేపథ్యంలోనే ఎలాంటి లీకేజీలకు తావు లేకుండా పరీక్షను సీబీటీ విధానంలో జరపాలని కోరుతూ ఆర్ జేడీ ఎంపీ సుధాకర్ సింగ్ తో పాటు మరికొందరు సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. వీటిపై విచారణ జరుపుతూ, పిటిషనర్ల తరఫున హాజరైన అడ్వకేట్ సత్యం సింగ్ రాజ్ పుత్ ను ఉద్దేశించి ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. "రీ-ఎగ్జామినేషన్ సీబీటీ విధానంలో నిర్వహించే ప్రశ్నే లేదు. ఎన్ టీఏ ఇప్పటికే చాలా సమస్యలను ఎదుర్కొంటోంది. నీట్ పరీక్ష రద్దు అయ్యింది కనుక ఇప్పుడు దానిని మళ్లీ నిర్వహిస్తున్నారు. కనుక ఈ పిటిషన్ ను మేము ఇప్పుడే కొట్టివేయాలా లేదా వేసవి సెలవుల తర్వాత కొట్టివేయాలా?" అని ప్రశ్నించింది. దీనిపై న్యాయవాది సత్యం సింగ్ రాజ్ పుత్ స్పందిస్తూ, "మేము నీట్ -రీటెస్ట్ ను కంప్యూటర్ ఆధారిత విధానంలో నిర్వహించాలని మాత్రమే అభ్యర్థిస్తున్నాం. మరేమీ కాదు" అని అన్నారు. అయితే ఇలాంటి పిటిషన్లను గతంలోనే సుప్రీంకోర్టు కొట్టివేసిన విషయాన్ని ధర్మాసనం గుర్తు చేసింది. దీనిపై సత్యం సింగ్ రాజ్ పుత్ స్పందిస్తూ, "రీ-ఎగ్జామ్ ను పెన్ అండ్ పేపర్ విధానంలో భౌతికంగా నిర్వహిస్తున్నారని,

అయితే ఎలాంటి లీకేజ్ లు లేకుండా ఉండేందుకు దానిని సీబీటీ విధానంలో జరపాలి" అని పట్టుబడ్డారు. దీనిపై జస్టిస్ నరసింహ స్పందిస్తూ, ప్రస్తుతం ఎన్ టీఏపై ఉన్న ఒత్తిడిని అర్థం చేసుకోవాలని న్యాయవాదికి సూచించారు.

స్వయంగా ప్రధాన మంత్రి పర్యవేక్షిస్తున్నారు!

అంతకుముందు మే 29న దేశ అత్యున్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. వైద్య విద్య ప్రవేశ పరీక్షకు సంబంధించి అసలైన జవాబుదారీతనం వచ్చే వరకు అసలు సమస్య ముగియని స్పష్టం చేసింది. అయితే ప్రభుత్వం, ఎన్ టీఏ యువతను నిరాశపరచకూడదని పేర్కొంది. దీనిపై సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సుప్రీంకోర్టుకు వివరణ ఇస్తూ, యువత ఆందోళనల పట్ల ప్రభుత్వం దృష్టి సారించిందని, ఎలాంటి లోపాలు లేకుండా చూసేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్వయంగా ఈ ప్రక్రియను పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. అంతేకాదు జూన్ 21న జరగనున్న నీట్ -యూజీ రీటెస్ట్ కోసం కొన్ని సరికొత్త రక్షణ ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఎన్ టీఏకు బదులుగా మరో సంస్థ?

వైద్య విద్య ప్రవేశ పరీక్షలను నిర్వహించడానికి ఎన్ టీఏ స్థానంలో మరింత బలమైన, స్వయంప్రతిపత్తి కలిగిన సంస్థను ఏర్పాటు చేయాలని లేదా ఎన్ టీఏను పునర్వ్యవస్థీకరించాలని కోరుతూ సుప్రీంకోర్టులో అనేక పిటిషన్లు దాఖలు అయ్యాయి. ప్రస్తుతం వాటిపై సర్వోన్నత న్యాయస్థానం విచారణ జరుపుతోంది. ఈ నేపథ్యంలోనే ఎన్ టీఏ సుప్రీంకోర్టులో ఒక అఫిడవిట్ దాఖలు చేసింది. అందులో, తాము కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదించామని, వచ్చే ఏడాది నుంచి పెన్ -అండ్-పేపర్ విధానానికి బదులుగా సీబీటీ విధానంలో నీట్ -యూజీ పరీక్ష నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నామని పేర్కొంది. ఎన్ టీఏ ఎలాంటి పాఠాలు నేర్చుకోలేదు! 2024లోనూ నీట్-యూజీ ప్రశ్నపత్రం లీక్ అయినట్లు ఆరోపణలు వచ్చాయి. అయితే ఆ పరీక్షను రద్దు చేయడానికి అత్యున్నత న్యాయస్థానం నిరాకరించింది. అదే సమయంలో పేపర్ లీకేజీలను అరికట్టడానికి, పబ్లిక్ పరీక్షలను రద్దు చేయడానికి సంబంధించిన ప్రమాణాలపై పలు మార్గదర్శకాలను జారీ చేసింది. అయితే ఈ ఏడాది కూడా నీట్ పేపర్ లీక్ అయ్యింది. దీనిపై దాఖలైన పిటిషన్లపై మే 25న విచారణ చేస్తూ సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. గత నీట్ పేపర్ లీక్ ఘటన నుంచి ఎన్ టీఏ ఎలాంటి పాఠాలు నేర్చుకోకపోవడం విచారకరమని వ్యాఖ్యానించింది. పరీక్షలు నిర్వహించే ఈ ఏజెన్సీ (ఎన్ టీఏ) స్థానంలో మరింత పటిష్టమైన, స్వయంప్రతిపత్తి కలిగిన సంస్థను తీసుకురావాలని కోరిన పిటిషన్లపై సమాధానం ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం, ఎన్ టీఏ, సీబీఐలను కోర్టు నిర్దేశించింది.

వరంగల్ సూపర్ మల్టీస్పెషాలిటీ ఆసుపత్రి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే నాయిని.

వైద్యరంగానికి వరప్రదాయినిగా మారనున్న వరంగల్ సూపర్ మల్టీస్పెషాలిటీ ఆసుపత్రి.

ప్రజా ప్రభుత్వంలో ఆరోగ్య రంగానికి పెద్దపీట...

80-90 శాతం పూర్తయిన పనులు..

త్వరలో ప్రజలకు అందుబాటులో అత్యాధునిక వైద్య సేవలు.

హనుమకొండ ప్రతినిధి జూన్ 1 (వార్తా నిర్ణయం)

వరంగల్:ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు అందించేందుకు నిర్మిస్తున్న వరంగల్ సూపర్ మల్టీస్పెషాలిటీ ఆసుపత్రి పనులను వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పరిశీలించారు. ఆసుపత్రి నిర్మాణ పురోగతి, వైద్య పరికరాల ఏర్పాటు, మౌలిక సదుపాయాలు, రోగులకు కల్పించనున్న సౌకర్యాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలోని మొదటి, రెండో అంతస్తులను ఎమ్మెల్యే క్షేత్రస్థాయిలో పరిశీలించి పనుల పురోగతిని తెలుసుకున్నారు. సుమారు 19.65 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మితమవుతున్న ఈ భారీ ప్రాజెక్టు రాష్ట్ర వైద్యరంగంలోనే ఒక ప్రతిష్ఠాత్మక సంస్థగా అవతరించబోతోందని పేర్కొన్నారు.ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, ఈ ప్రాజెక్టు నిర్మాణం 2022లో ప్రారంభమైనప్పటికీ అనంతర కాలంలో పనులు ఆశించిన స్థాయిలో ముందుకు సాగలేదన్నారు. అయితే ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి శ్రీ. రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని అదనపు నిధులు మంజూరు చేయడంతో పనులు వేగవంతమయ్యాయని తెలిపారు. ప్రస్తుతం నిర్మాణ పనులు దాదాపు 80 నుంచి 90 శాతం వరకు పూర్తయ్యాయని చెప్పారు. ఆసుపత్రికి అవసరమైన అత్యాధునిక వైద్య పరికరాలలో MRI స్కాన్ మినహా దాదాపు అన్ని పరికరాలు ఇప్పటికే అందుబాటులోకి వచ్చాయని, చాలా పరికరాల ఇన్‌స్టాలేషన్ పనులు కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే వెల్లడించారు. ఇంటీరియర్ పనులు కూడా తుది దశకు చేరుకున్నాయని, త్వరలోనే అన్ని విభాగాలు సిద్ధమవుతాయని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మంత్రి కొండా సురేఖ , జిల్లా కలెక్టర్లు, ప్రజాప్రతినిధులు ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షిస్తూ పురోగతిపై సమీక్షలు నిర్వహిస్తున్నామని చెప్పారు. నిర్మాణ నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదనే ఉద్దేశంతో సంబంధిత కాంట్రాక్టర్లతో నిరంతరం సమావేశాలు నిర్వహిస్తూ నాణ్యత ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.ఈ ఆసుపత్రి అందుబాటులోకి వస్తే పేద ప్రజలకు అత్యాధునిక, నాణ్యమైన వైద్య సేవలు చేరువవుతాయని ఎమ్మెల్యే తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లాల్సిన అనేక ప్రత్యేక వైద్య సేవలు ఇకపై వరంగల్‌లోనే

అందుబాటులోకి రానున్నాయని చెప్పారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలకే కాకుండా రాష్ట్రంలోని ఇతర జిల్లాలు, పొరుగు రాష్ట్రాల ప్రజలు కూడా ఈ ఆసుపత్రి సేవలను వినియోగించుకునే అవకాశం ఉంటుందని వివరించారు.ఆసుపత్రి ద్వారా వైద్య సేవలతో పాటు స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని అన్నారు. వైద్య సేవల కోసం అత్యుత్తమ ప్రతిభ కలిగిన వైద్యులను నియమించే ప్రక్రియ కొనసాగుతోందని, కింది స్థాయి ఉద్యోగాల భర్తీలో స్థానికులకు ప్రాధాన్యత కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు.ఈ సందర్భంగా ఆసుపత్రి నిర్మాణ స్థలానికి ఉన్న చారిత్రక ప్రాధాన్యతను కూడా ఎమ్మెల్యే ప్రస్తావించారు. ఒకప్పుడు చారిత్రక నేపథ్యం కలిగిన జైలు ఉన్న ఈ ప్రాంతం అభివృద్ధి కోసం వినియోగించబడడం సంతోషకరమైన విషయమే అయినప్పటికీ, గతంలో ఈ ప్రాజెక్టుకు కేటాయించిన నిధుల నిర్వహణపై పలు ప్రశ్నలు తలెత్తాయని అన్నారు. ఆనాడు రూ.1100 కోట్ల ప్రాజెక్టు ప్రకటించడం గొప్ప విషయంగా భావించినప్పటికీ, ఆస్తులను తాకట్టు పెట్టే పరిస్థితులు రావడం బాధాకరమని వ్యాఖ్యానించారు.అయితే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజల ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని అదనపు నిధులు కేటాయించి పనులను వేగవంతం చేసిందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు.త్వరలో ఈ సూపర్ మల్టీస్పెషాలిటీ ఆసుపత్రి పూర్తిస్థాయిలో ప్రారంభమైతే వరంగల్ వైద్యరంగ చరిత్రలో కొత్త అధ్యాయానికి నాంది పలుకుతుందని, ప్రజలకు అత్యున్నత ప్రమాణాల వైద్య సేవలు అందించే కేంద్రంగా ఇది నిలుస్తుందని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,అధికారులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి: మరుపల్ల రవి

వరంగల్ ప్రతినిధి జూన్ 01 (వార్త నిర్భయం) తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా 30 నెలలు కావస్తున్నప్పటికీ ఇచ్చిన హామీలు నెరవేర్చగా కమిటీల పేరుతో కాలయాపన చేస్తున్నారని వరంగల్ ఉమ్మడి జిల్లాల ఉద్యమకాల సంఘం కన్వీనర్ మరుపల్ల రవి ఆవేదన వ్యక్తం చేశారు సోమవారం రోజున కరీమాబాదులోని ఎస్కే గౌడ్ కళాభవన్లో కన్వీనర్ మరుపల రవి అధ్యక్షత వహించి మాట్లాడినారు తెలంగాణ రాష్ట్ర సాధనకు ఉద్యమించిన ఉద్యమకారులకు నేటి రాష్ట్ర ప్రభుత్వం మభ్యపెట్టి ఇచ్చిన హామీల ప్రకారం అర్హులైన వారికి 250 గజముల ఇంటి స్థలం ప్రతినెల 25 వేల రూపాయల పెన్షన్స్ సౌకర్యం కల్పిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం తెలిపి నేటికీ ఇచ్చిన హామీల విషయం ఉసేత్తడం లేదన్నారు ఇప్పటివరకు అసలైన ఉద్యమకారులను గుర్తించలేదన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని ప్రభుత్వాన్ని కన్వీనర్ మరుపల్ల రవి డిమాండ్ చేశారు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2న కిలా వరంగల్ లోని అమరవీరుల స్థూపం వద్ద పూలదండ వేసి నివాళులు అర్పించాలని అలాగే తెలంగాణ తల్లి విగ్రహానికి పూలదండ వేయాలని కుష్ మహల్ వద్ద జరుగు రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొంటున్న రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం ఇవ్వాలని అర్హులైన ఉద్యమకారులను రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజున విస్మరించినందున అసలైన

ఉద్యమకారులందరికి శాలువలతో సన్మానించాలని సమావేశం తీర్మానించనైనది ఇట్టి సమావేశంలో ఉద్యమకారులు దిండిగాల సోమేశ్వర్ మేకల ఎల్లయ్య కెంచ ఆనంద్ ఆవునూరి లక్ష్మి మునిని పెల్లి జమున కొడిపాక రమాదేవి పల్లకొండ యాక లక్ష్మి గంధం రమ గుడికందోజు అనిత సాతరాసి సరోజన వనం కుమార్ పేర్న రవి లక్కాకుల రాజన్న భౌరిశెట్టి సదానందం మాడిశెట్టి రాజ్ కుమార్ సోమ మధుకర్ కళ్యాణపు వెంకటేశ్వర్లు నరిగె సదానందం అనుమాండ్ల శ్రీధర్ గడ్డం రమేష్ గోగి కారి కిషోర్ సురేందర్ లు పాల్గొన్నారు

నిరుపేద కుటుంబాల అంతిమ సంస్కారాల కోసం ప్రత్యేక వసతుల ఏర్పాటుకు చర్యలు

పద్మాక్షి శివ ముక్తి ధామ్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే నాయిని,ఖఖణూ చైర్మన్,కలెక్టర్..

హనుమకొండ ప్రతినిధి జూన్ 1 (వార్త నిర్భయం)

హనుమకొండ: సుదూర ప్రాంతాల నుంచి జీవనోపాధి కోసం వరంగల్ మహానగరానికి వచ్చి కిరాయి ఇళ్లలో నివసిస్తున్న కుటుంబాలు తమ ఆత్మీయులను కోల్పోయిన సమయంలో అంతిమ సంస్కారాలు నిర్వహించేందుకు సరైన వసతులు లేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక సమస్యను గుర్తించిన అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్ అనిత రెడ్డి విషయాన్ని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే, సమస్యను జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ దృష్టికి తీసుకెళ్లారు.ఈ నేపథ్యంలో నేడు ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి ,ఖఖణూ చైర్మన్ శ్రీ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ,జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ ,ఖఖణూ సంబంధిత అధికారులతో కలిసి పద్మాక్షి శివ ముక్తి ధామ్ స్థలాన్ని పరిశీలించారు. నిరుపేదలు, వలస కార్మిక కుటుంబాలు తమ ఆత్మీయులకు గౌరవప్రదంగా అంతిమ సంస్కారాలు నిర్వహించుకునేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించాలని అధికారులను ఆదేశించారు.పుల్లూరి నరసయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు, ప్రముఖ సామాజిక సేవావేత్త అనిత రెడ్డి, పలువురు

స్వచ్ఛంద సేవకులు పాల్గొని తమ వంతు సహకారం అందించేందుకు ముందుకు వచ్చారు.ప్రజల అవసరాలను గుర్తించి మానవతా దృక్పథంతో స్పందించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఈ వసతులు అందుబాటులోకి వస్తే ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ఎంతో ఊరట కలుగుతుందని, తమ ఆత్మీయులకు గౌరవప్రదంగా అంతిమ సంస్కారాలు నిర్వహించే అవకాశం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

జడ్చర్లలో దిగ్విజయంగా ముగిసిన రామ రథయాత్ర - శ్రీకాంత్ ప్రసంగాలతో హిందూ చైతన్యం

విహెచ్‌పి నగర అధ్యక్షుడు ముచ్చర్ల శ్రీకాంత్ కఠోర శ్రమ - ప్రతి వాడలో ఆధ్యాత్మిక పరిమళం

జడ్చర్ల, జూన్ 01: వార్త నిర్భయం

జడ్చర్ల పట్టణంలో గత ఏడు రోజులుగా విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన రామ రథయాత్ర కనీవినీ ఎరుగని రీతిలో, అత్యంత దిగ్విజయంగా ముగిసింది. ఈ యాత్ర ద్వారా పట్టణంలోని ప్రతి వాడలో ఆధ్యాత్మిక పరిమళం వెల్లివిరియడమే కాకుండా, హిందూ ధర్మ రక్షణ పట్ల ప్రజల్లో గొప్ప చైతన్యం నెలకొంది. ఈ మొత్తం ఉత్సవాల వెనుక విహెచ్‌పి జడ్చర్ల నగర అధ్యక్షులు ముచ్చర్ల శ్రీకాంత్ కఠోర శ్రమ మరియు నాయకత్వం ప్రధాన భూమిక పోషించాయి.శ్రీకాంత్ ప్రసంగాలతో ఉప్పొంగిన దేశభక్తి ఏడు రోజుల పాటు సాగిన ఈ రథయాత్రలో భాగంగా ప్రతి కూడలిలో ముచ్చర్ల శ్రీకాంత్ చేసిన ప్రసంగాలు ఆద్యంతం ఉద్వేగభరితంగా సాగాయి. ధర్మ చైతన్యం: దేశం, ధర్మం మరియు హిందూ సంస్కృతిని కాపాడుకోవాల్సిన ఆవశ్యకతపై ఆయన తనదైన శైలిలో చేసిన ప్రసంగాలు ప్రజలను ఆలోచింపజేశాయి. యువతలో స్ఫూర్తి: ఒక యువ నాయకుడిగా

ఆయనలో ఉన్న తపన, వాక్పటిమ పట్టణ యువతను విశేషంగా ఆకట్టుకున్నాయి.

గ్రామ గ్రామాన ప్రతిధ్వని; రథం వెళ్ళిన ప్రతి వాడలో శ్రీకాంత్ మాటలు హిందూ సమాజంలో ఒక కొత్త ఉత్సాహాన్ని, ఐక్యతను నింపాయి.

అధ్యక్షుడి కఠోర శ్రమ - యాత్ర దిగ్విజయం

ఈ రథయాత్ర జడ్చర్ల చరిత్రలోనే ఒక మైలురాయిగా నిలిచిపోవడానికి ముచ్చర్ల శ్రీకాంత్ ప్రణాళికాబద్ధమైన కృషి కారణం. రథం రూపకల్పన నుండి, రూట్ మ్యాప్ వరకు మరియు ప్రతిరోజూ వేలాది మంది భక్తుల సమన్వయం వరకు ఆయన అన్నీ తానై వ్యవహరించారు. ఎక్కడా ఎటువంటి ఆటంకాలు కలగకుండా, క్రమశిక్షణతో ఈ భారీ కార్యక్రమం ముగియడం వెనుక ఆయన నాయకత్వ పటిమ స్పష్టంగా కనిపిస్తోంది.

ఏదుల మండలం నుంచి ఆర్మీలో అడుగుపెట్టిన కార్తీక్.

ఎరుకల తిరుపతయ్య కుమారుడు దేశ సేవకు సిద్ధం

సంఘం తరపున గర్వంగా అభినందనలు

ఏదుల మండలం జూన్ 1 (వార్త నిర్భయం) ఏదుల మండలం ఎరుకల తిరుపతయ్య కుమారుడు కార్తీక్ భారత సైన్యంలో ఉద్యోగం సాధించి దేశ సేవకు సిద్ధమయ్యారు. ఆర్మీలో ఎంపికైన సందర్భంగా ఏదుల మండలం నుంచి, సంఘం తరపున ఇది గర్వకారణంగా నిలిచింది.పేద కుటుంబం నుంచి వచ్చి కఠోర శ్రమతో, క్రమశిక్షణతో కార్తీక్ ఈ విజయం సాధించారు. యువతకు ఆయన స్ఫూర్తిదాయకంగా నిలిచారు. కుటుంబ సభ్యులు, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా ఏదుల మండల సంఘం నాయకులు, సభ్యులు కార్తీక్ ను అభినందించి, దేశ సరిహద్దుల్లో ఆయన సేవలు సురక్షితంగా సాగాలని ఆకాంక్షించారు. మండలం నుంచి ఒక యువకుడు ఆర్మీలో ఎంపిక కావడం మండల ప్రజలకు గర్వకారణమని, ఇది మిగతా యువతకు ఆదర్శమని పేర్కొన్నారు.

52,000 విలువ గల గుట్కా పట్టివేత -- ఇన్స్పెక్టర్ మచ్చ శివకుమార్

హనుమకొండ ప్రతినిధి జూన్ 1 (వార్త నిర్భయం)

టైలర్ స్ట్రీట్ లోని మహాదేవ్ జనరల్ స్టోర్ అనే కిరాణా స్టోర్ లో అక్రమంగా నిల్వ ఉంచిన నిషేధిత పొగాకు ఉత్పత్తులను పట్టుకున్నట్లు ఇన్స్పెక్టర్ తెలిపారు నిందితుడు భూపేందర్ చౌదరి అట్టి నిషేధిత పొగాకు ఉత్పత్తులను ఇతర ప్రాంతాల నుండి తెప్పించి ఇక్కడ పలు షాపుల వారికి అమ్ముతున్నట్టు విచారణలో వెల్లడైంది అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు తెలిపారు నమ్మదగిన సమాచారం మేరకు హన్మకొండ ఎస్సై కిషోర్ మరియు ఏఎస్ఐ లు సర్వేషం, రఘునరెడ్డి, కాన్స్టేబుల్ మోహన్ నాయక్ అట్టి కిరాణా షాప్ పై రైడ్ చెసి గుట్కాలు స్వాధీనపరుచుకున్నట్టు తెలిపారు.

రాష్ట్ర అవతరణ దినోత్స వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన సిపి

హనుమకొండ ప్రతినిధి జూన్ 1 (వార్త నిర్భయం)

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవానికి సంబంధించి రేపు వరంగల్ కమిషనరేట్ పరేడ్ మైదానంలో జరిగే వేడుకలకు సంబంధించి ఏర్పాట్లను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బంది పరేడ్ నిర్వహణ, ఈ వేడుకలను వచ్చే అతిధులకు భద్రత కోసం చేస్తున్న భద్రత ఏర్పాట్లపై సంబంధిత పోలీస్ అధికారులను అడిగి తెలుసుకోవడంతో పాటు, కార్యక్రమము సజావు కొనసాగేందుకుగాను తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోలీస్ కమిషనర్ అధికారులు పలు సూచనలను చేసారు.

భూదాన్ చట్టం బేఖాతరు: చిన్న రైతు భూమి 'ల్యాండ్‌లాక్డ్'

చిన్న రైతుకు తప్పని ఇబ్బందులు - కలెక్టర్‌కు మొరపెట్టుకున్న బాధితుడు





జడ్చర్ల , జూన్ 1: వార్త నిర్భయం

తరతరాలుగా వాడుకలో ఉన్న వ్యవసాయ బాటను కొందరు అక్రమంగా మూసివేయడంతో ఒక చిన్న రైతుకు తీవ్ర అన్యాయం జరిగింది. పొలానికి వెళ్లే ఏకైక రహదారి మార్గాన్ని నిలిపివేయడంతో సాగు పనులు చేసుకోలేక, పండిన పంటను తెచ్చుకోలేక సదరు రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. చట్టప్రకారం బదిలీ చేయడానికి వీల్లేని భూదాన్ భూమిని కొనుగోలు చేశామంటూ కొందరు వ్యక్తులు ఈ అమానుషానికి ఒడిగట్టారు.

70 ఏళ్ల దారికి 'పట్టా' కంచె!

జడ్చర్ల మండలం గోపాలపూర్ గ్రామానికి చెందిన యువ రైతు శశాంక్ బాదిమికి గోపాలపూర్ సర్వే నంబర్ 182లో 2 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. ఈ భూమికి వెళ్లడానికి పక్కనే ఉన్న గంగాపూర్ గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 982లోని భూదాన్ భూమి గుండా గత 70 సంవత్సరాలకు పైగా రహదారి వాడుకలో ఉంది. గతంలో భూ యజమానులు, ఆ తర్వాత భూదాన్ బోర్డు పరిధిలోకి వచ్చిన తర్వాత కూడా ఈ దారి గుండానే ఎటువంటి అంతరాయం లేకుండా రాకపోకలు సాగాయి. అయితే, ఇటీవల కొందరు వ్యక్తులు సదరు భూదాన్ భూమిని తాము కొనుగోలు చేశామని క్లెయిమ్ చేస్తూ, రాత్రికి రాత్రి ఆ దారిని పూర్తిగా మూసివేసి అడ్డంగా కంచె వేశారు. దీంతో బాధితుడి భూమి నాలుగు వైపులా మూసుకుపోయి 'ల్యాండ్‌లాక్డ్' దారి లేని పరిస్థితి ఏర్పడింది.

నిలిచిన సాగు.. ఆర్థిక నష్టం

ముఖ్యమైన సాగు సమయంలో పొలానికి వెళ్లే దారి బంద్ కావడంతో రైతు బాదిమి శశాంక్ తీవ్ర ఇబ్బందులు పడుతున్నాడు. ట్రాక్టర్లు, వ్యవసాయ యంత్రాలు వెళ్లే పరిస్థితి లేకపోవడంతో పాటు, విత్తనాలు, ఎరువులు తీసుకెళ్లడానికి, కూలీలను పొలానికి పంపడానికి వీలు లేకుండా పోయింది. "ప్రతిరోజూ వేలల్లో నష్టం వస్తోంది. అప్పు చేసి పెట్టిన పంట చేతికందే టైమ్‌లో ఇలా చేస్తే నేను ఎలా బతకాలి" అని బాధితుడు కన్నీరు పెట్టుకున్నాడు.

భూదాన్ పట్టాల ఉల్లంఘన?

తెలంగాణ భూదాన్ యజ్ఞ చట్టం ప్రకారం భూదాన్ భూములను విక్రయించడం, బదిలీ చేయడం లేదా పరాధీనం చేయడం పూర్తిగా చట్టవిరుద్ధం. అటువంటి భూములను కొనుగోలు చేసినట్లు చెబుతున్న సదరు పట్టాదారుల రిజిస్ట్రేషన్ల చెల్లుబాటుపైనే ఇప్పుడు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పైగా ఇండియన్ ఈజ్‌మెంట్స్ యాక్ట్-1882 ప్రకారం ఏ రైతుకైనా తన భూమిని సాగు చేసుకోవడానికి అవసరమైన రహదారిని పొందే ప్రాథమిక హక్కు చట్టబద్ధంగా ఉంటుంది. అలాంటిది 70 ఏళ్ల నాటి దారిని ఏకపక్షంగా మూసివేయడంపై స్థానికంగా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

కలెక్టర్ కు ఫిర్యాదు

తనకు జరిగిన అన్యాయంపై బాధితుడు శశాంక్ బాదిమి

మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్‌ను ఆశ్రయించాడు. రెవెన్యూ అధికారులు తక్షణమే స్పందించి క్షేత్రస్థాయి పరిశీలన జరపాలని, విలేజ్ మ్యాప్‌లు మరియు రికార్డులను పరిశీలించి చారిత్రాత్మకంగా ఉన్న సదరు రహదారి సరిహద్దులను పునరుద్ధరించాలని కోరుతూ కలెక్టరేట్‌లో వినతిపత్రం సమర్పించారు. ఒక చిన్న రైతు జీవనోపాధిని కాపాడటానికి న్యాయం చేయాలని ఆయన ఉన్నతాధికారులను వేడుకుంటున్నాడు.

'రేవంతన్న కానుక'లో భాగంగా మహిళలకు చీరల పంపిణీ

జడ్చర్ల, జూన్ 01: వార్త నిర్భయం

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన 'ఇందిరమ్మ మహిళా శక్తి' కార్యక్రమంలో భాగంగా మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు 'మీ రేవంతన్న కానుక' పేరుతో చీరల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.జడ్చర్ల పట్టణంలోని 21వ వార్డులో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బాబా ఫక్రుద్దీన్, పెద్ది రంగనాథ్, బషీర్, భక్తుల రవి పాల్గొని అక్కాచెల్లెళ్లకు చీరలు అందజేశారు.కాలనీ మహిళలు అత్యధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి సంవత్సరం మహిళలకు ఇలాగే చీరలు పంపిణీ చేస్తాం. మహిళా సాధికారతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం" అని స్పష్టం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ కానుక పట్ల మహిళలు హర్షం వ్యక్తం చేశారు.

జడ్చర్ల మండల సర్పంచుల సంఘం ఉపాధ్యక్షురాలిగా ఎడ్ల కీర్తి

జడ్చర్ల, జూన్ 01 వార్త నిర్భయం జడ్చర్ల మండల సర్పంచుల సంఘం ఉపాధ్యక్షురాలిగా గొల్లపల్లి సర్పంచ్ ఎడ్ల కీర్తి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గంలో ఆమెకు కీలక బాధ్యతలు దక్కాయి. ఈ సందర్భంగా గొల్లపల్లి గ్రామ ప్రజలు ఆమెను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

వరంగల్ పశ్చిమ డివిజన్లకు కొత్త ఇంచార్జులు.

ప్రజా సమస్యలు వేగంగా పరిష్కరించేందుకు ఎమ్మెల్యే నాయిని చర్య.

ప్రతి డివిజన్‌కు ప్రత్యేక ఇంచార్జి నియామకం

వర్ధన్నపేట జూన్ 1 (వార్త నిర్భయం) వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని పలు డివిజన్లకు నూతన ఇంచార్జులను నియమించినట్లు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు సమర్థవంతంగా చేరేలా, ప్రజా సమస్యలను వేగంగా పరిష్కరించే లక్ష్యంతో ప్రతి డివిజన్‌కు ప్రత్యేక ఇంచార్జులను నియమించామని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.నియమితులైన ఇంచార్జులు తమ పరిధిలోని ప్రజలతో నిరంతరం మమేకమై ప్రభుత్వ పథకాల అమలు, అభివృద్ధి కార్యక్రమాల పర్యవేక్షణ, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజల మధ్య సమన్వయం పెంపొందించడంలో ఇంచార్జులు కీలక పాత్ర పోషించాలన్నారు.నియమితులైన ఇంచార్జుల వివరాలు: 4వ డివిజన్ – తుడి చందర్ 5వ డివిజన్ – కుర వెంకట్ 6వ డివిజన్ – నాయిని అమరేందర్ రెడ్డి 7వ డివిజన్ – ఆనంద్ 8వ డివిజన్ – బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి 9వ డివిజన్ – అలువాల కార్తీక్ 10వ డివిజన్ – సమీ 11వ డివిజన్ – బోడ అన్నాయ్ 29వ డివిజన్ – అశోక్ రావు 30వ డివిజన్ – జగన్ మోహన్ రెడ్డి 31వ డివిజన్ – బత్తిని శ్రీనివాస్ రావు 47వ డివిజన్ – విష్ణువర్ధన్ రెడ్డి 49వ డివిజన్ – డాక్టర్ శ్రవణ్ 50వ డివిజన్ – శ్రీ కౌటిల్ రెడ్డి 51వ డివిజన్ – గొట్టుముక్కల రమణ రెడ్డి 53వ డివిజన్ – మార్క విజయ్ గౌడ్ 54వ డివిజన్ – తాడిశెట్టి విద్యాసాగర్ 57వ డివిజన్ – ఈ.వీ శ్రీనివాస్ రావు 58వ డివిజన్ – శ్రవణ్ 59వ డివిజన్ – వరద రాజేశ్వర్ రావు 60వ డివిజన్ – పెరుమాండ్ల రామకృష్ణ 61వ డివిజన్ – తోట రాజ్‌కుమార్ 62వ డివిజన్ – తౌటం రవీందర్ 63వ డివిజన్ – అజీజ్ ఖాన్ ప్రజలకు మరింత చేరువగా ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి ఇంచార్జులు అంకితభావంతో పనిచేయాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆకాంక్షించారు.

జడ్చర్ల మండల సర్పంచ్‌ల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక: అధ్యక్షుడిగా రవి నాయక్

జడ్చర్ల జూన్ 01 వార్త నిర్భయం జడ్చర్ల మండల సర్పంచ్‌ల సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పెద్ద తాండ సర్పంచ్ రవి నాయక్ అధ్యక్షుడిగా,బి, సాయిరెడ్డి ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ కార్యవర్గం లో ఉపాధ్యక్షులుగా దాసు నాయక్, ఎడ్ల కీర్తి గౌడ్, సంయుక్త కార్యదర్శి గా లింగం, పాండు, కోశాధికారి గా సుజాత గోపాల్ రెడ్డి, ముఖ్య సలహాదారుగా బండ గిరి యాదవ్, లక్ష్మమ్మ , అనితా,బాధ్యతలు స్వీకరించారు. మండలంలోని 11 మంది సర్పంచ్‌లు సభ్యులుగా, ముగ్గురు ముఖ్య సలహాదారులుగా నియమితులయ్యారు. నూతన కార్యవర్గ సభ్యులను పూలు శాలువాతో సత్కరించారు.

యువతి యువకులు డ్రగ్స్ కు దూరంగా ఉండాలి సిఐ శ్రీనివాస్

మత్తు రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ ముందుండాలి హ్యూమన్ రైట్స్ అధ్యక్షుడు డాక్టర్ మంగళ పెల్లి హుస్సేన్

హనుమకొండ ప్రతినిధి జూన్ 1 (వార్త నిర్భయం)అందరు కలిసి డ్రగ్స్ లేని సమాజం కోసం పోరాడుదాం బట్టు శ్రీనివాస్ నర్సంపేట జూన్ 01 సోమవారం నియోజకవర్గం వరంగల్ జిల్లా సిఐ శ్రీనివాసులు ప్రతి ఒక్కరు యువతీ యువకులు డ్రగ్స్ కు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మంగళ పెల్లి హుస్సేన్ టీం సభ్యులు హై కోర్ట్ అడ్వకేట్ లీగల్ అడ్వైజర్ బట్టు శ్రీనివాస్. వంశీ. కలిసి మత్తు రహిత సమాజ పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీఐ శ్రీనివాస్ వారు మాట్లాడుతూ కుటుంబాలు దూరం కావడానికి ప్రధాన పాత్ర పోషిస్తుంది డ్రగ్స్ వల్లనేనని అన్నారు కావున ప్రతి ఒక్కరూ మత్తు డ్రగ్స్ కు దూరంగా ఉండాలని అన్నారు.

గురజారపు శ్రీను కి నూతన పెన్షన్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ

కోరుకొండ జూన్ 01 (వార్త నిర్భయం)

రాజానగరం మండలం నందరాడ గ్రామానికి చెందిన గురజారపు శ్రీను ఫైలేరియా వ్యాధితో బాధపడుతున్న విషయం తెలుసుకుని వారిని పలకరించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుని వైద్యుల సూచన మేరకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించిన రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ బత్తుల బలరామకృష్ణ అనంతరం వారికి ప్రభుత్వం నుండి మంజూరు అయిన పెన్షన్ రూ.10,000/- లు అందజేయడం జరిగిందిలి .ఈ కార్యక్రమంలో వీరి వెంట జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే బీసీ పొలిటికల్ జేఏసీ ఎజెండా.

వనపర్తి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంటుగా మహేందర్ నాయుడు నియామకం.

బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్.

వనపర్తి బ్యూరో జూన్ 1 (వార్త నిర్భయం)

ప్రజా సమస్యల పరిష్కారమే తమ ఎజెండాగా భావించి బీసీ పొలిటికల్ జేఏసీ ముందుకు సాగుతుందని బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ స్పష్టం చేశారు.సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మదనాపురం మండలం అజ్జకొల్లు గ్రామానికి చెందిన బి.మహేందర్ నాయుడును బీసీ పొలిటికల్ జేఏసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంటుగా రాచాల యుగంధర్ గౌడ్ నియమించారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ మదనాపురం మండలంలో ప్రజలకు ఏ సమస్య వచ్చినా మహేందర్ నాయుడు ముందుండి ప్రజల పక్షాన పోరాటం చేస్తున్నారని, ఆయన సేవలు ఒక మండలానికి పరిమితం కాకుండా జిల్లా ప్రజలకు అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంటుగా నియమిస్తున్నట్లు తెలిపారు.గత 10 సంవత్సరాల కాలంగా బీసీ పొలిటికల్ జేఏసీ నిర్వహిస్తున్న అనేక ఉద్యమాలలో మహేందర్ నాయుడు చురుకైన పాత్ర పోషించారని అన్నారు. గొప్ప పోరాట పటిమ కలిగిన నాయకుడు వర్కింగ్ ప్రెసిడెంటుగా ఉంటే బీసీ పొలిటికల్ జేఏసీ మరింత బలపడుతుందనే నమ్మకంతో ఈ పదవి ఇవ్వడం జరిగిందన్నారు.నేటి నుంచి జిల్లాలోని అన్ని మండల కమిటీలు, నాయకులు మహేందర్ నాయుడు నాయకత్వంలో మరింత చురుకుగా పాల్గొంటూ ప్రజా సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు.గత 10 సంవత్సరాల కాలంగా బీసీ పొలిటికల్ జేఏసీకి ఏ విధంగా సహకరించారో మహేందర్ నాయుడుకు కూడా అదే విధంగా ప్రోత్సహించి వెన్ను తట్టి నిలవాలని ప్రజలకు, బీసీ పొలిటికల్ జేఏసీ నాయకులకు, మీడియాకు విజ్ఞప్తి చేశారు.అన్ని ప్రజా సమస్యలపై తక్షణమే స్పందించి ప్రతిపక్ష పాత్ర పోషించడమే కాకుండా రాష్ట్రస్థాయిలో అవినీతికి పాల్పడుతున్న అధికారుల భరతం పట్టడంలో కూడా ముందు నిలుస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, నాయకులు బాలవర్ధన్, రాములు, కురుమూర్తి, ఉదయ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు

సీఎం పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు.

హెలీప్యాడ్ స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే.

వనపర్తి బ్యూరో జూన్ 1 (వార్త నిర్భయం)

జూరాల ప్రాజెక్టు, గుడ్డేందొడ్డి రిజర్వాయర్, తదితర పరిశీలించడానికి వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని గద్వాల్ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈనెల 4న సీఎం రేవంత్ రెడ్డి అమరచింత మండలంలోని జూరాల ప్రాజెక్టు, గుడ్డేందొడ్డి రిజర్వాయర్, తదితర పరిశీలించడానికి జిల్లాలో పర్యటిస్తున్న నేపథ్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, వనపర్తి ఎస్పీ సునీత రెడ్డితో కలిసి ప్రాజెక్టు తదితర పరిసర ప్రాంతాల్లో హెలిపాడ్ నిర్మాణం, ఇతర ఏర్పాట్లను పరిశీలించారు. జూరాల ప్రాజెక్టు సమీపంలోని రేవులపల్లి గ్రామం జెన్కో క్వార్టర్స్ లో, రామాలయం పక్కన ఉన్న ఖాళీ ప్రదేశంలో, తదితర ప్రాంతాల్లో హెలిపాడ్ ఏర్పాటు చేసేందుకు చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెలిపాడ్ నుంచి ఆయా ప్రాజెక్టను సందర్శించే దారిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీగా పోలీస్ బందోబస్తు నియమించాలన్నారు. రెండు రోజులే సమయం ఉండడంతో సీఎం పర్యటించే కాన్వాయ్ రహదారులను మరమ్మత్తు చేయించాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. ఎక్కడైనా కిందకు వేలాడుతున్న విద్యుత్ తీగలు ఉంటే సరి చేయించాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. అవసరమైన చోట బారికేడ్లతో పాటు ఇతర ఏర్పాట్లను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. ఈ పర్యటనలో గద్వాల మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంతు, అదనపు కలెక్టర్ మధుమోహన్, ఆర్డీవో శ్రీనివాసరావు, డిఎస్పి మొగిలయ్య, ఇరిగేషన్ ఈఈ సంజీవ్ ప్రసాద్, ఆర్ అండ్ బి ఈఈ ప్రగతి, విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రీనివాస్ రెడ్డి, ఇతర అధికారులు, తదితరులున్నారు.

ఉద్యోగాలకే పరిమితం కాకుండా వ్యాపార రంగంలో రాణించాలి

సూర్యాపేట బ్యూరో జూన్ 1 వార్త నిర్భయం

సూర్యాపేట : యువత ఉద్యోగాల కే పరిమితం కాకుండా వ్యాపార రంగంలో రాణించాలని ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కొత్త మార్కెట్ దారిలో నూతనంగా ఏర్పాటు చేసిన రాయల్ కార్ వాష్ షాపును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఉద్యోగాల కే పరిమితం కాకుండా వ్యాపార రంగంలోనూ రాణించి ఉపాధి అవకాశాలను సృష్టించుకోవాలని సూచించారు. స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదగడం తో పాటు మరికొందరికి ఉపాధి కల్పించే స్థాయికి చేరుకోవాలని అన్నారు.నేటి పోటీ ప్రపంచంలో నైపుణ్యాలను పెంపొందించుకొని ఆధునిక వ్యాపార అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. చిన్న స్థాయిలో ప్రారంభించిన వ్యాపారాలు పట్టుదల, కృషితో పెద్ద సంస్థలుగా ఎదుగుతాయని తెలిపారు. రాయల్ కార్ వాష్ షాపు ఏర్పాటు చేసిన యువకులను అభినందిస్తూ, వారి వ్యాపారం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజద్ ఆలీ, డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి లక్ష్మాది, కౌన్సిలర్స్ కొండపల్లి దిలీప్ రెడ్డి, సంద్రపాటి విజయ్ కుమార్, కొనతం రాజేష్ రెడ్డి, ఫరూక్, నాయకులు మద్దేబోయిన శ్రీనివాస్,మద్దేబోయిన తిరుమలేష్, బండారు వెంకన్న, కొత్తపల్లి వెంకన్న, నబి ఖాన్, అఖిల్, మథిన్, సైదా ఖాన్, నిర్వాహకులు ఎండి హిరీష్, ఎండి ఆదిఫ్, శ్రీనివాస్, పాల్గొన్నారు.

నీటితో కృతజ్ఞతలు.'జీవితాంతం..గుర్తుంచుకుంటాం'

పూరి గుడిసెల నుండి పక్కా ఇంట్లోకి - 22 కుటుంబాల కల సాకారం.

ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి చేతుల మీదుగా గృహప్రవేశాలు

వనపర్తి బ్యూరో జూన్ 1 (వార్త నిర్భయం)

వనపర్తి మండలం కదుకుంట్లలో ఎన్నో ఏళ్ల నిరీక్షణకు తెరపడింది. తలదాచుకునే సొంత ఇల్లు లేక పూరి గుడిసెల్లో, మట్టి మిద్దెల్లో, రేకుల షెడ్లలో బతుకు వెళ్లదీసిన 22 కుటుంబాలకు సోమవారం కొత్త వెలుగు వచ్చింది. ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశాలు కన్నీటి కృతజ్ఞతల మధ్య జరిగాయి వర్షం పడితే కవర్లు కప్పుకుని పిల్లల్ని కాపాడుకునే రోజులు గుర్తొస్తున్నాయి సార్" అంటూ లబ్ధిదారులు ఎమ్మెల్యే ముందు కన్నీరు పెట్టుకున్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇస్తామని 10 ఏళ్లుగా కళ్లల్లో వత్తులు వేసుకుని ఎదురు చూశామని, కానీ ఒక్క ఇల్లు కూడా రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. "నమ్ముకున్న నాయకులు మోసం చేశారు, కానీ మీరు అండగా నిలిచారు" అని లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 2.5 సంవత్సరాల్లోనే కదుకుంట్ల గ్రామానికి 50 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయి. అందులో 36 ఇళ్లు పూర్తయ్యాయి. మిగిలిన 14 ఇళ్ల నిర్మాణ ప్రాసీడింగ్లు సోమవారం ఎమ్మెల్యే గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి గారు లబ్ధిదారులకు అందజేశారు. గృహప్రవేశం చేసిన 22 మంది లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందించి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "ఇల్లు లేని నిరుపేదలకు సొంత ఇంటి కల నెరవేర్చడం నాడైనా నేడైనా కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యం" అన్నారు. వనపర్తి నియోజకవర్గంలో ఇల్లు లేని ఒక్క పేద కుటుంబం ఉండకూడదని, వచ్చే సంవత్సరం వరకు ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వడమే ధ్యేయమని స్పష్టం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి ఇంటికి 5 లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నారని, ఆయనను కలకాలం గుర్తుంచుకోవాలని లబ్ధిదారులకు సూచించారు.కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వెంకటేష్, వనపర్తి కాంగ్రెస్ మండల అధ్యక్షులు రవికిరణ్, మాజీ ఎంపీపీలు కిచ్చారెడ్డి, శంకర్ నాయక్, అధికారులు, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజానగరం నియోజకవర్గంలో పెన్షన్ల పండుగ..

ఉదయం నుండే మొదలైన పెన్షన్ల పంపిణీ కార్యక్రమం..

కోరుకొండ మండలంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ .

అప్పై చేసుకున్న కొద్ది రోజుల్లోనే కొత్త పెన్షన్లు అందిస్తున్నాం... ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ.

రాజనగరం జూన్ 01 (వార్త నిర్భయం)ద

రాజానగరం నియోజకవర్గంలో పలువురు లబ్దిదారులకు పేదలకు సేవలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా కోరుకొండ మండలం దోసకాయలపల్లి గ్రామానికి చెందిన పలువురికి స్వయంగా పింఛన్ అందజేసి, ఏ కష్టం వచ్చినా ఎల్లవేళలా మీకు మేమున్నాం అంటూ భరోసా ఇచ్చిన రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ బత్తుల బలరామకృష్ణలిఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ గారు మాట్లాడుతూ రాష్ట్రంలో పెన్షన్ల పంపిణీలో ఏపీ ప్రభుత్వం ఒక పండుగలా నిర్వహిస్తుందని..భర్త చనిపోతే వెంటనే భార్యకు పెన్షన్ అందించేలా చర్యలు చేపట్టిందని.. గతంలో 6 నెలలకు ఒకసారి కొత్త పెన్షన్లు మంజూరు చేసేవారని కానీ ఇప్పుడు కొత్తగా పెన్షన్ మంజూరు విధానంలో కీలక మార్పులు తీసుకువచ్చి లబ్దిదారులకు పెన్షన్ అందేలా చేస్తున్నామని.. గఅంకితభావం, నిబద్ధత ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సొంతమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు, సచివాలయ ఉద్యోగులు, పాల్గొన్నారు.